## గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ అభినంద్ కుమార్ షావలి

## డబ్ల్యు.పి.నెం.8431/2020

**ఉత్తర్వు:-**

ఈ క్రింది ఉపశమనములు కోరుతూ ఈ రిట్ పిటిషన్ దాఖలు చేయబడినది:

సముచితమైన రిట్, ఉత్తర్వు లేక ఆదేశము, అధికృతలో మాండమస్ రిట్ జారీ కొరకు మరియు లింగాల రెవెన్యూకు చెందు అప్పయ్య పల్లి గ్రామం నందలి సర్వే నెం.915/82/1లో పిటిషనరు పేరు మీద 3 ఎకరాలు 32 గుంటలు బదులుగా 2 ఎకరాలు 32 గుంటలుగా క్రొత్త పాసు పుస్తకంలో పద్దు వేయబడిన పొరపాటును సరిదిద్దుటకు చర్యలు చేపట్టని ప్రతివాది చర్యను చట్ట వ్యతిరేకం లేక ప్రతివాది యొక్క నిరంకుశ చర్యను చట్ట వ్యతిరేకమైనది గాను, శాసన విరుద్ధమైనది గాను మరియు భారత రాజ్యాంగములోని పరిశ్చేధములు 14, 16 మరియు 21ల యొక్క ఉల్లంఘనగా కూడా ప్రకటించాలని మరియు ఆక్రమంలో సర్వే నెం.915/82/1 చెందిన పిటిషనరు పేరు మీద 2 ఎకరాలు 32 గుంటలుగా 27-04-2018న జారీ చేయబడ్డ క్రొత్త పాసు పుస్తకంలో 3 ఎకరాలు 32 గుంటలు మేర భూమిగా సవరించాలని, ప్రతివాదులను ఆదేశించాలని మరియు కేసులోని పరిస్థితులలో గౌరవ ఉన్నత న్యాయస్థానం, తగినది, సరియైనది, అర్హమైనదని భావించు ఏ ఇతర ఉత్తర్వు లేక ఉత్తర్వులు జారీ చేయవలెను.”

పిటిషనరు తరపున హాజరైన ప్రాజ్ఞ న్యాయవాది శ్రీ.సి.శేఖర్ రెడ్డి మరియు ప్రతివాదుల తరపున రెవెన్యుకు చెందిన ప్రాజ్ఞ ప్రభుత్వ న్యాయవాది ఆలకించబడినారు.

నాగ కర్నూల్ జిల్లా, లింగాల రెవెన్యు శివారులోని అప్పయ్య పల్లి గ్రామంలో ఉన్న సర్వే నెం.915లో 4 ఎకరాలు 16 గుంటల మేర భూమి పూర్వీకుల. ఆస్తి తన భర్తకు కలదనునది పిటిషనరు యొక్క కేసు. ఆ తర్వాత, ఆమె భర్త 24 గుంటల మేర భూమిని అమ్మివేసెను. ఇలా ఉండగా, అనారోగ్యం కారణంగా 18-10-2019న ఆమె భర్త మరణించెను. అందుచేత, ఆమె పేరు మీద పట్టాదారు పాసు పుస్తకం జారీ కొరకు, ప్రతివాదులకు, పిటిషనరు దరఖాస్తు చేసుకోనెను. ఆమె పేరు మీద పట్టాదారు పాసు పుస్తకం జారీ చేస్తూ, ప్రతివాది, 3 ఎకరాలు 32 గుంటలు బదులుగా 2 ఎకరాల 32 గుంటల విస్తీర్ణం గల భూమిగా పద్దు వేసెను. అందువలన, 18-05-2020 మరియు 19-05-2020 తేదీలలో, 2వ మరియు 3వ ప్రతివాదులకు, పట్టాదారు పాసు పుస్తకంలో, భూమి వైశాల్యం సవరణ గురించి పిటిషనరు విజ్ఞప్తిని ఇచ్చెను, అది ఆమె పక్షాన జారీ చెయ్యబడింది కానీ ఇంత వరకు, దానిపై ఎటువంటి ఉత్తర్వులు జారీ కాలేదు అందువలన, ప్రస్తుత రిట్ పిటిషను.

పిటిషనరు సమర్పించిన 18-05-2020 మరియు 19-05-2020 నాటి పిటిషనరు యొక్క విజ్ఞప్తులను శాసనము ప్రకారం పరిష్కరించవలెనని 2వ మరియు 3వ ప్రతివాదులను ఆదేశించుచూ, రిట్ పిటిషనులో తగు ఉత్తర్వులను జారీ చేయవలెనని, పిటిషనరు తరపున హాజరైన ప్రాజ్ఞ న్యాయవాది, వాదించెను.

పిటిషనరు సమర్పించిన 18-05-2020 యొక్క 19-05-2020 తేదీల విజ్ఞప్తులు, 2వ మరియు 3వ ప్రతివాదుల వద్ద అపరిష్కృతంగా ఉన్నందున, 2వ మరియు 3వ ప్రతివాదులు వీటిని పరిశీలించి, చట్టప్రకారం తగు ఉత్తర్వులు జారీ చేయుదురని, ప్రతివాదుల తరపున హాజరైన ప్రాజ్ఞ ప్రభుత్వ న్యాయవాది వాదించెను.

ఇరువైపుల, ప్రాజ్ఞ న్యాయవాదుల వాదో పవాదములు పరిగణించి, పిటిషనరు సమర్పించిన 18-05-2020 మరియు 19-05-2020 తేదీలు గల విజ్ఞప్తులను 2వ మరియు 3వ ప్రతివాదులు పరిశీలించి, అందు తగిన ఉత్తర్వులను, ఈ ఉత్తర్వు ప్రతి అందిన తేదీ నుండి మూడు నెలలలోగా చట్ట ప్రకారం ఉత్తర్వులు జారీ చేయాలని ఆదేశిస్తూ ఈ రిట్ పిటిషను పరిష్కరించవచ్చునని ఈ కోర్టు యొక్క పరిగణించిన అభిప్రాయము.

ఆ ప్రకారంగా రిట్ పిటిషన్ పరిష్కరించబడినది ఖర్చులు లేవు.

ఏవైనా పిటిషన్లు పెండింగులో ఉంటే అవి ముగించబడినవి

_____________

న్యాయమూర్తి

అభినంద కుమార్ షావలి

తేదీ: 18-06-2020